# చిత్రనళీయం

భమిడిపాటి జగన్నాథరావు

"నళినీ" కావాలనే తగ్గు స్వరంతో పిలిచాను

వినిపించుకుంటుందో, లేదో చూడాలనిపించి.

"రాణీ" అన్నట్టుగా వినిపించింది నా స్వరం నాకే.

పూల మీంచి నడుస్తున్నట్టు మెత్తటి చప్పుడు. ముద్దుగా, ముచ్చట పడి కోరి, పాత మోడల్ మార్పించి కొత్త మోడల్‌లో చేయించుకున్న మట్టెలు-సన్నటి చప్పుడు చేసే మూడేసి మువ్వల సన్నటి చప్పుడు–నా దగ్గర ఆగి—

ఆ చప్పుడే ఇలా వినిపించింది.

"పిలిచారా—?"

నేనే ఓడిపోయాను. ఎక్కడున్నా. ఏ పనిలో ఉన్నా. తన చెవులన్నీ ఇటే.

"సారీ! ఎందుకు పిలిచేనో మర్చిపోయేను" కొంటెతనం దాచుకుని చెప్తున్నాననుకున్నాను.

తన కళ్ళ చివరు వెలిగిన చిరునవ్వు వంటి రాయి ముక్కు- పుడకమీద వాలి తళుక్కుమంది. — నీ వేషం నాకు తెలుసులే- అన్నట్టు.

ఆ 'తళుకు' అటు తిరిగింది.

అప్పుడే వెళ్ళిపోనివ్వాలని లేదు.

---

**కొత్త కాపురం మత్తులోవున్న భర్త కళ్ళకు భార్య అమాయకత్వమే కనిపిస్తుంది కొంచెంఆగి ఆ గుండె గుసగుస వింటే అందుతుంది... అందులో రహస్యంగా వున్న పరిజ్ఞాన పరిమళం!**

---


"చూడు"- మళ్ళీ తళుక్కున 'మెరుపు' ఇటు -

"సాయంత్రం ఓ ఫ్రెండ్ ఇంటికెళ్ళాలోయ్, చాలా కాలంగా చెప్తున్నాడు వంట ప్రపోజల్ పెట్టుకోకు. నేనొచ్చే సరికి రెడీగా ఉండు."

"ఇంతకీ ఈ పూట ఆఫీస్ కెళ్తున్నారా? లేదా?— లేదంటె మరో గంట ఇక్కడే 'మి ఎదురుగా' కూచుందామని—" కొంచెం సీరియస్‌నెస్ ముక్కు మీద. చిరు చెమటతో సహా. నేను మరో మాట మాటాడకుండా చూపుడు వేలితో ముక్కు మీదకి జారని కళ్ళజోడు అనవసరంగా సవరించుకుని, పుస్తకం వేపు మొహం తిప్పేశాను. అంత సీరియస్‌నెస్‌ని 'ఇమిటేట్' చేస్తూ.

నిజం చెప్పొద్దూ ఇంత ఆలస్యంగా కొంచెం వయసు మిరేక చేసుకున్నా నేను చాలా ధన్యుణ్ణి అని నా ఉద్దేశం. ఆ ఉద్దేశంతోనే తొమ్మిదీ నలభయ్యిదు దాకా ఉన్న 'ఉద్దేశం' మార్చుకుని ఆఫీస్‌కి లీవ్ పంపిన సందర్భాలు మా అమ్మాయి గారికి బాగా గుర్తు.

నాకంటె పది పన్నెండేళ్ళు చిన్నదనుకుంటా. కాని ఇంకా చిన్నదిగా కపిస్తుంది చూడ్డానికి. అతి నాజూకయిన అలంకరణలో మరీ నాజూకుగా మొగలా కనిపించే ఈ పిల్లని 'మెగాళ్' అని పరిచయం చెయ్యాలనిపిస్తుం దందరికీ.



## వెయ్యేళ్ల తెలుగు పద్యం

మాన్యంబులీయ సమర్థుడొక్కడు లేడు
మాన్యముల్ చెరుప సమర్థులంత
ఎండినయూళ్ళ గోడెరిగింప డెవ్వడు
పండిన యూళ్ళకు ప్రభువులంత
ఇతడు పేదయటంచు నెరిగింపడెవ్వడు
కలవారి సిరులెన్న గలరుచాల
తనయాలి చేష్టల తప్పెన్న డెవ్వడు
పెరకాంత రంకెన్న పెద్దలంత
ఇట్టి దోషుల కధికారమిచ్చినట్టి
ప్రభుల తప్పులటంచును పలుకవలెను
భూషణ వికాస శ్రీధర్మపురనివాస
దుష్ట సంహార నరసింహ దురితదూర!

—శేషప్ప

శ్రీధర్మపురంలో వెలసిన నరసింహస్వామిని సంబోధిస్తూ, శేషప్ప అనే కవి ఈ పద్యాలు చెప్పాడన్నది తప్ప యింకే వివరాలూ తెలీకపోయినా, యీ పద్యాలు తెలుగుదేశంలో ప్రతి యింట్లోనూ, ప్రతి బడిలోనూ, రెండు మూడు దశాబ్దాల కిందటిదాకా ప్రతిధ్వనించినవే!

శతక కర్తల్లో కొందరి ఉద్దేశ్యం ప్రధానంగా తమ భక్తిభావాన్ని వెల్లడి చేసుకోవడమే, అయినా అనివార్యంగా సమకాలీన జీవిత స్పర్శని మనకోసం మిగిల్చారు. వ్యక్తిగతంగా తాము నిర్ణయించుకున్న జీవితాన్ని కుదిపేసి, సమాజ జీవితాన్ని పరికించేట్లు చేసిన ఆనాటి రాజకీయ, సాంఘిక కలోల పరిస్థితి, అందుకు కారణంగా గ్రహించవచ్చు. ప్రత్యేకించి పద్యానికి అర్థం వివరించి చెప్పనవసరంలేదు కానీ, కవి అలా చెప్పడానికి వెనకవున్న వాతావరణాన్ని గురించి పూర్తిగా చెప్పడానికయితే చాలా వివరించవలసి వుంటుంది. ఇందుకూ-యిక్కడ అవకాశం లేదుకనుక "ఆనాటి రాజకీయ, సాంఘిక కల్లోల పరిస్థితిని గుర్తుపెట్టుకుంటే కొంత సూచిసుంది. 'ఇట్టి దోషుల కధికారమిచ్చినట్టి ప్రభుల తప్పులటంచును పలుకవలెను' అన్న కవి సత్యాగ్రహం, నిజాయితీ, విచక్షణకూ గుర్తింపుగానేకాక, స్పందించే కవి హృదయాన్ని ప్రదర్శిస్తూనే వుంది.

— స్రవంతి

తెలుగులో చెప్పాలంటే ఆ పదానికి అందమైన అనువాదం ఏడిచి చావలేదు!

నన్ను ధన్యుణ్ణి చేసిన కారణాల్లో నా 'నళిని' ముగ్ధత్వం ప్రధాన కారణమేమా అనిపిస్తుంది నాకు.

నాకోసం ఆమె రకరకాలుగా వినియోగించుకునే తన కాలమూ, దాని చుటూ అల్లుకుని నన్ను మోహపెట్టే ఆమె అందాలూ ఇవన్నీ ఆ ముగ్ధత్వంలోంచే విరిసినవేమో అనిపిస్తుంది.

ఇలా తల్చుకుంటుంటే - మళ్ళీ ఒక్కసారి చూడాలనిపించింది. "నళినీ" పిలిచాను.

"రాణీ" అన్నట్టుగా నా స్వరం నా చెవుల్లో గారాలు పోయింది.

"ఈవేళ ఆఫీస్ కెళ్ళాలని లేదోయ్"—నాకు అతి దగ్గరగా వినిపిస్తూ ఆగిన మువ్వల చప్పుడికి చెప్తూ జారబడి కూర్చున్నవాణ్ణి, ఇంకాస్త జారి దిండు మీదకి తల ఆన్చి నిశ్చింతగా పడుకున్నాను

ఓ నిమిషం అలాగే నించుని నన్నే పరీక్షగా చూస్తోన్నటనిపించింది ఎందుకేనా మంచిదని తలెత్తి చూడకుండా ఆగాను.

నా పక్కనేవున్న కొద్దిసేపు పుణ్యం చేసుకుంది.

"అలాగయితే ఎలాగమ్మా మరి? ఈ పగలంతా బోల్డుపనులు పెట్టుకున్నా నివాళ. మా బాబుకదూ! ఈ రోజుకి ఆఫీస్‌కి వెళ్ళిపోవాలి. ఏం."

ఇలా బతిమాలించుకోవడంలో గొప్ప సరదా ఉందని చాలా లేట్‌గా తెలిసింది. పెళ్ళి లేట్‌గా అవడంకాదు గానీ యిలాంటి నష్టాలు యింకా యెన్నో?!!

* * *

నా మీద నాకు ఓ చిన్న గౌరవం,

నళినిని నేనే "అలా" మార్చుకున్నానని.

రొటీన్‌లో చిరాకుతో ఉంటుందని, తనకు హాయి నివ్వాలని-రక రకాల కారణాలతో అప్పుడప్పుడు ఇంట్లో వంట నించి తప్పిస్తుంటాను తనని.

ఈ రోజు ప్రోగ్రాం అలాంటిదే.

"అబ్బ! ఇంత దూరంలో ఉన్న ఫ్రెండ్ ఎవరండీ?"— చిన్న మారాం.

"చూడు నళినీ-పోనీ ఓ చిన్న పని చేద్దాం. ఇప్పుడా ఫ్రెండ్ ఎందుకు గానీ-ఆ ఎదురుగా కనిపిస్తోందే! దాంట్లోంచి చూడు మనకి ఎలాంటి ఆహ్వానం వస్తోందో-?" ఎవరిదో పెళ్ళి తాలూకు రిసెప్షన్ అనుకుంటా - బ్రహ్మాండంగా అలంకరించిన హోటల్ కేసి చూపిస్తూ అన్నాను.

డైరెక్ట్‌గా హోటల్ కెళ్దాం అంటే చిన్న సణుగుడు మొదలుపెడుతుంది. ఆ సణుగుడు మరీ బావుంటుంది. కానీ,

ఇప్పుడు చెయ్యదా పని.

మంచి సమయం చూసి చేస్తుంది.

మెట్లెక్కుతుంటె సన్నగా తాకుతో అంటీ అంటనట్లుగా నా షర్ట్‌ని పట్టుకుని వస్తోంది నా వెనకగా, రష్ మూలాన్ని.

ఇలాంటి అనుభూతి నాకు మరీ అపురూపం.

లోపలికి వచ్చి కూర్చున్నాం. నా పక్కన నా మొగ్గ.

ఎన్నోజతల కళ్ళ అసూయ నా వంటిని తాకి హాయిని కలిగిస్తోంది ఎయిర్ కండిషన్‌తో పాటు.

"ఏం తిందాం అమ్మలూ?"

రోజూ ఎన్నెన్నోచేసి ఎంతో కోరికతో పెడుతుంది కదా నాకు అన్న భావం మనసంతా నిండి కంఠంలో ధ్వనించింది.

నా మాట విన్నట్లు లేదు.

ఏమిటి చూస్తోందని అటు ఆమె చూస్తున్నవేపు చూశాను. కార్నర్ టేబుల్ దగ్గర మూలగావున్న కుర్చీలో పాతిక ఏళ్ళు వుంటాయేమో? పెద్దమీసం పెంచిన

కుర్రాడు. తల వంచుకుని చాలా కామ్‌గా టిఫిన్ తింటున్నాడు.

"ఎవరతను ? చిట్టీ !"

నాకేసి చూసి జవాబుగా మనోహరమైన నవ్వు నవ్వింది.

"సరిగ్గా నేను మీకు చెప్పాలనుకుంటున్న విషయమిదే. అతన్ని చూశారా గుర్తుపెట్టుకోండేం!" అని.

"మనం వెళ్ళి పలకరించ వచ్చుగానీ, దూరంనించి చూడగానే పారిపోయినా. పారిపోవచ్చు" అని హాయిగా నవ్వింది మరోసారి.

నాకు చిన్న సస్పెన్స్—

అదీ నా అమాయకపు పిల్ల కారణంగా అని ఆశ్చర్యం.

* * *

"ఇందుకా నన్ను అంత గొడవ చేసి పొద్దున్న ఆఫీస్‌కి పంపేసేవు-" కొంచెం కోపం నటించినా ఇలాంటి షాన్ ఏదో వేసే ఉంటుందన్న నా ఊహకి ఆనందపడ్డాను.

మంచానికి దగ్గరగా కుర్చీ జరుపుకుని, ఎదురుగా స్టూల్ లాక్కుని "సెటిల్" అయింది.

"ఒక అరగంట అల్లరి చెయ్యకుండా బుద్ధిగా ఉండాలి మరి అలా అయితేనే— సస్పెన్స్ 'ముడి విప్పేది' లేకపోతే...." మాట పూర్తి చెయ్యనియ్యకుండా కంగారు పడ్డాను.

"అలాగేలే— అలాగేలే"— అంటూ మెల్లిగా నా చెయ్యి తన వళ్ళోకి తీసుకుని చిటికెన వేలుకి 'జివ్వు' మనేలాంటి చల్లదనంతో గోరింటాకు పెట్టడం మొదలు పెటింది. అలా పెడుతూనే రెండో చేత్తో స్టూల్ మీద గాజు గిన్నెలో ఉన్న 'పాలకోవా' నోటికి అందించింది.

నిజానికి పాలాకోవా తినడంలోనూ, గోరింటాకు పెట్టుకోడంలోనూ అంత ఆనందం ఉందని నేననుకోను.

కానీ ఈ అనుభూతి గొప్పది.

"ఒక్కొక్కటీ. ఒక్కొక్కటీ చాలా విషయాలు చెప్పాలని ఉంటుంది. కానీ- ఇలా నేను చెప్పేకంటే- మీ కబుర్లు వినడంలోనే హాయి. ఆ కబుర్లలో-మీరంటే ఏమిటో తెలిసి- నేను చెప్పలేనిదివా గురించి అంతా మీకు చెప్పాలనిపింప చేసేది ఏదో ఉంది.

అదే ఇంతకాలంగా నేను ఏమీ చెప్పలేకపోవడానికీ, ఇప్పుడు చెప్పడానికీకూడా కారణమేమో ?"

తెలుగు వాక్యం మీద చిన్న 'ట్విస్ట్' చేసి మాట్లాడుతోందే— ఆశ్చర్యంగా




పండుగలకు ప్రత్యేక తగ్గింపు

10% ప్రత్యేక రిబేటు 6-10-80 నుంచి



ఎంపికచేసి తెప్పించిన సిల్కు, కాటన్, ఇతరిత వస్త్రాలను పండుగలకోసం కొనదలచినప్పుడు మావద్ద చూడండి.

హేండ్‌లూం హౌస్

(పూర్తిగా ఎయిర్‌కండిషన్ చేయబడినది)

మాజీ సోమప్ప భవన్, గాంధీభవన్ ప్రక్కన నాంపల్లి, హైదరాబాద్-1. ఫోన్ 50252

షోరూము పనివేళలు : ఉ. 10 నుంచి రాత్రి 8 గంటల వరకు.

ఆదివారాలు, నవంబరు 1 వ తేదీ శెలవు. డైనర్స్ క్లబ్ కార్డులు మేము తీసుకుంటాము.

ASSOCIATED/HH/272 A/7



చిత్రకళ





స్థాపితం : 1957 ఫోన్ నెం. 846 188

మీరు మీ ఇంటియందుండే తపాలా పాఠముల ద్వారా చిత్రకళ నేర్చుకొని రెండు సంవత్సరములలో ఉత్తమ చిత్రకారులు కావచ్చును. యావద్భారత దేశమునుండియు విదేశముల నుండియు అనేకమంది మన విద్యాలయములో విద్యార్థులుగా చేరి ఉత్సాహంతో శిక్షణ పొందుచున్నారు.

మీరు కూడా ఈ సులభపద్ధతులతో చిత్రకళ నభ్యసించుటకు సమ్మతించుచున్నారా? వివరముల కొరకు తొమ్మిది పది పైసల స్టాంపులు పంపండి.

SANTHANU'S CHITRA VIDYALAYAM. (J)

179, Singanna Chetty St, Chintadripet, MADRAS-2.

# సినిమాతారలు

శ్రీదేవి సుజాత, జయసుధ, జయప్రద ల ఫొటోలసెట్టు 5రూ. ఏ యన్నార్, ఎన్టీఆర్, శోభన్‌బాబు, కృష్ణ, కృష్ణంరాజు ల ఫొటోలసెట్టు 6రూ. నాటిగాయకుడు ఘంటసాల, నేటిగాయకుడు S.P బాల సుబ్రహ్మణ్యం ఫొటోల సెట్టు 4 రూ. సినీతారల అడ్రసుల పుస్తకం 2 రూ. ఈ క్రింది అడ్రసుకు ఎం.ఓ. చేసిన వారికి పంపబడును.

**వై.కె. మూర్తి**
దాసరివారివీధి. విజయవాడ.2.

SUVARNA

# కావలెను

శక్తి సూటింగ్‌లు, షర్టింగ్‌లు మరియు చీరల అమ్మకం మీ ఖాళీ సమయంలో పెంపొందించుటకు జీతం లేదా కమీషన్ పై నెలకు రు. 700/- సంపాదించుటకు ఏజెంట్లు కావలెను. ఉచిత సాహిత్యం మరియు శాంపిల్స్ కోసం దరఖాస్తు చేయండి.

**SHAKTI TEXTILES AGENCIES (AJ)**
**Post Box No-1138, Delhi-110 006**

# చెవుడుకు చికిత్స

చెవినుంచి చీము కారడం, చెవిలో పెద్ద ధ్వని రావడం, చెవుడు లేదా చెవికి సంబంధించిన ఏదేని అనారోగ్యము పూర్తిగా నయము చేయబడును. ధర రు. 20/-పూర్తి కోర్సు రు. 50/-లు ఉపయోగపడనట్లు ఋజువైతే సొమ్ము వాపసు.

**BASANT CHIKITSALAYA (D. F.)**
**P. o. Katri Sarai (Gaya)**

**డా॥ పి. వి. కె. రావ్, B. A.,**
వైద్యవిద్వాన్, వైద్యాచార్య, సెక్స్ స్పెషలిస్ట్



వివాహము వాయిదా వేయ నవసరంలేదు హస్త ప్రయోగం, నరముల బల హీనత, శీఘ్ర స్కలనములకు ఆయుర్వేద చికిత్స పోస్టు ద్వారా చికిత్స కలదు.

రాపూస్ క్లినిక్
టి. బి. రోడ్ తెనాలి. ఫోన్ : 700. 1010.

SUVARNA




వింటున్నా రిలాక్సింగ్ మూడ్‌లోనే పడుతున్నాను.

"మా అమ్మతో మీరు నాలుగయిదు మాటల కంటె ఎక్కువ మాట్లాడి ఉండరు. ఆవిడ గురించి మీకు ఒక అభిప్రాయం వచ్చి ఉండదు. 'నాంటీ సెంటిమెంట్' అయినా, నేను చెప్పేది నిజం. ఇరవై ఏళ్ళ పిలని నన్ను- కాలేజ్‌నించి అరగంట లేట్‌గా వచ్చానని వీధి గుమ్మంలో నిలబెట్టి కొట్టింది. ఆ ఇరవై ఏళ్ళూ అమ్మతో నాకున్న అనుబంధం అదే. ఏదేనా కష్టంగా ఉన్న క్షణం ఒంటరిగా చీకట్లో కూచుని ఉన్నప్పుడు ఏడుపు కూడా రానంత గట్టిగా అయిపోయినట్టు ఉండేది మనసుకి-

భయం కలిగినప్పుడు, కొంచెం నీరసంగానో, బెంగగానో ఉన్నప్పుడు మీతో ముడుచుకుని పడుకుంటాను చూడండి- నాకు మొదటిసారి, అమ్మ దగ్గర ఇలాంటి హాయే ఉంటుందేమో, అనిపించింది."

నా గుండె కదిలినట్టయింది. ఆ కదలిక ఆమెకి తగిలినట్టు.

"చూడు! నా కిప్పుడు ఏ బెంగాలేదు. ఇదంతా నీకు చెప్పాలనిపించి చెప్తున్నాను గానీ —" అంది.

"మా చిన్నన్నయ్యని చూస్తే మగాళ్ళంతా ఇలాగే ఉంటారా? అని నిరాశ కలిగేది

నా మీద అతనికి ఉన్నది అనుమానం. అది ప్రేమకి మారుపేరన్నమాట. ఎందుకంటే నా 'రక్షణ' కోసం ఎన్నో కట్టుదిట్టాలు చేసేవాడు.

పెదన్నయ్య మనసు పడ్డ అమ్మాయిని చేసుకోలేక పోవడానికికూడా చిన్నన్నయ్యే కారణమని నా ఒక్కదానికే తెలుసు.

కొత్తలో వంట చెయ్యడంలో పొరపాట్లు నా చేతిమీద బొబ్బలైనపుడు, వేళ్ళమీద కత్తిపీట గాట్లయినపుడు యెంతో ఏకాగ్రతతో మందురాసి కట్టుకట్టి తగ్గేదాకా తాపత్రయపడేవాడిని.

అలాంటప్పుడు నాకు పెద్దన్నయ్య దగ్గరున్నట్టుండేది. పాపం! వాడు అవకాశంవుంటే యింతే ప్రేమగా నన్ను చూసుకుని వుండునేమో?

చిన్నన్నయ్య కారణంగా నేను 'సినిక్' నయి పోతానేమో అనిపించేది.

ఇలాంటి నా అస్తవ్యస్త జీవిత విధానంలో నాకు తెలియని మరో అస్త్రం ప్రవేశించింది.

దానిపేరు 'రమణ'.

చాలా కామ్‌గా, బుదిగా వుండే అతన్ని చూస్తుంటే నాకు ఏదో హాయిగా అనిపించేది. నేను కోల్పోయిన ప్రేమలన్నీ యితని మీగనించి వీచే గాలిలోంచి నన్ను తాకుతాయేమో అనిపించేది."

నాకు గొప్ప ఆశ్చర్యంగా ఉంది. నేను చిన్న చిన్న సస్పెన్స్‌లలో పెట్టి ఏడిపిస్తున్న పిల్లే-ఈ పిల్ల!! అని.

"నళినీ- కొంచెం మంచినీళ్ళు తెచ్చి పెడతావా?" అన్నాను. ఒక సిగరెట్ వెలిగిసేనే కానీ ఈ కథని వినడం 'కంటిన్యూ' చెయ్యలేను అనిపించింది.

లేచింది.

నిజానికి నేను, తను దూరంగా ఉన్నప్పుడు పిలిచే పిలుపు ఏమిటో అర్థంకాలేదు తనకి.

చాలా సార్లు అడిగింది- 'రాణీ' అనే కదూ! పిలుస్తున్నారు అని.

"చెప్పుకో చూద్దాం" అని నేను చిన్న పోజ్ వేసేవాణ్ని. నిజానికి అలా పిలవక పోయినా ఆ సౌండ్ నా చెవులకి కూడా 'రాణీ' అన్నట్టే వినిపిస్తుందెప్పుడూ.

ఒక చెయ్యి పని చెయ్యదన్న విషయం మర్చిపోయాను. వచ్చేసింది.

"వేషం అంతాను. ఎలా వెలిగిస్తారో వెలిగించండి చూద్దాం" అంటూ

తప్పేటట్టులేదు. ఎప్పటిలాగే మా ఒప్పందంలో ఉన్నట్టు బతిమాలడం మొదలుపెట్టేను.

ఏమనుకుందో— అగ్గిపెట్టె తీసి పుల్లగీసి రెండు చేతుల మధ్య వెలుగుని ఉంచి 'రక్షించింది' అనుకున్నాను.

ఒక నిమిషంలో మళ్ళీ హుషారొచ్చింది.

"ఊఁ.... మొదలెట్టు- రమణ సంగతి" అన్నాను.

"రమణ ఎక్కువ మాట్లాడేవాడు కాదు ఆ తక్కువలోనూ 'నీలో నాకు ప్రాణాధికమైన వ్యక్తుల సమ్మేళన కనిపిస్తోంది. నువ్వు లేకుండా నా భవిష్యత్తు వూహించుకోలేను-' లాంటి మాటలే యెక్కువ.

నా మనస్థితి ఎలా వుంటుందో వూహించండి."

ఏ వుద్వేగమూ, ఏ భయమూ లేకుండా యెవరి కథో చెప్తోన్నట్టు చెప్తోంది.

ఆమెనలా చూస్తుంటే నాకు జయరామారావుగారితో స్కూటర్ వెనక కూచుని వెళ్తున్న అనుభవం గుర్తొచ్చింది.

ఎప్పుడెక్కినా, ఎక్కడెక్కడ తిరిగినా హాయిగా పడవలో సన్నటి నీటి వాలుమీద వెళ్తున్నట్టుండేది. ఆ చేతిలోని గొప్ప 'బాలెన్స్'కి నాకు మహాశ్చర్యంగా, అద్భుతంగా వుండేది.

అలాంటి సమయాల్లో యెప్పుడూ ఒకటే ఆలోచన. ఇంత 'బాలెన్స్' జీవించడంలో సాధ్యమా? అని

నా ప్రశ్నకి సమాధానం నా నళిని.

అసలు పడవలో నీటి వాలుమీద ప్రయాణం లాంటి ఈ కొద్ది కాలం నిలచి గడుపుతున్న జీవితంలో ఆలోచనలకి సందేహాలకి చోటు లేని హాయి. అంతటా పరుచుకుంది.

కారణం ఎదురుగా కనిపిస్తున్న విచిత్రం.

'మగవాడి ప్రేమ కంటె ముఖ్యమయినది సమర్థత' అని రమణ మౌనం లోంచి నాకు తట్టిన సత్యం.

"ఆ బాధలో ఏం చేశానో తెలుసా?

గార్డినాల్ మాత్రలు మింగాను."— అని పకపకా నవ్వేసింది.

నేను షాక్ అయిపోయాను.

ఆత్మహత్యా ప్రయత్నమా?

నా ఊహకి అందని విషయం.

నవ్వుతూనే "—డోస్ తక్కువయిందేమో? మర్నాడు కొంచెం లేటుగా మెలుకువ వచ్చేసిందండీ. లేచి చూస్తే." మళ్ళీ నవ్వు ఆపుకుని - "నేను బతికే వున్నానని ఆశ్చర్య పోయాను."

నవ్వి నవ్వి కళ్ళలో నీళ్ళు తిరిగాయి.

ఒక్కసారిగా చేతులు చాచి దగ్గరికి తీసుకుని ఆమె తలని నా హృదయానికి హత్తుకున్నాను.

ఆత్మహత్యకి తలపడేముందు మన స్థితి ఎంత భయంకరంగా ఉంటుంది! నా పాప. ఈ పసిది ఈ మొగ్గ అనుకుంటున్న ఈ పిల్ల ఇంత రాటుదేరిపోయిందా—నా కళ్ళలో గిర్రున నీళ్ళు తిరిగాయి.

కొద్దిగా దూరం జరిగి. తలెత్తి చూసి. "అరె; ఏమిటిది?" అని కళ్ళు తుడిచింది.

"అన్ని రకాల అనుభవాల మధ్యనించి మీ 'పిలుపు' నన్ను.మీ దాన్ని చేసుకుంది.

ఈ రోజు అవన్నీ ఏదో కథలో సంగతుల్లా ఉంటాయి నాకు.

మమకారం, మోహం,- ప్రేమ ఎలా అవుతాయి? అవగాహన ఏది వాటిల్లో?" అంది.

ఎంత తెలివితక్కువవాణ్ణి.

మొగ్గ అనుకున్నానే కానీ- మొగ్గకి పరిమళం సహజమైనదే అనుకోలేక పోయాను.

అది నా గొప్ప అని గర్వపడ్డాను.

ఎంత కరెక్ట్‌గా చెప్పింది.

"అవగాహనే- ప్రేమ" అని.

అసలు ఆడవాళ్ళ గురించి ఏం తెలుసును మా మగాళ్ళకి? అనిపించింది నాకు.

అర్థంలేని పౌరుషమూ, అహంకారమే చూసుకుంటాంగానీ — ఎంత హాయి 'మిస్' అవుతున్నామో గుర్తించలేం

"అబ్బబ్బ! ఏమిటిది? ఈ గోరింటాకు అంతా నా వంటినిండా అంటించేశారు."

వెంటనే అరచేతికేసి చూసుకున్నాను.

అరచేతిలో గోరింటాకు సగం సగం పోయినా ఇంగ్లీషులో రాసిన 'రాణి' అన్న అక్షరాలు మాత్రం తెలుస్తున్నాయి.

సడన్‌గా ఏదో తట్టి నళినిని వెనక్కి తిరగమని చూస్తే- ఆమె వీపు మీద తెల్ల జాకెట్ మీద తిరగేసి రాసినట్టున్న అక్షరాలు గోరింటాకు ముద్రలు.

నళిని నా 'రాణి' అయి నేను హత్తుకోవడంలో చిత్రంగా అయిపోయింది. ★

